# ఒకే క్లిక్‌తో అన్ని సర్వీసుల బిల్లుల చెల్లింపు

- ఎస్పీడీసీఎల్‌లో తొలిసారిగా వినూత్న సదుపాయం
- సీఎండీ శివశంకర్ లోతేటి

**అమరావతి, ఆంధ్రప్రభ :** ఒకే క్లిక్‌తో అన్ని సర్వీసుల బిల్లుల చెల్లింపు సౌకర్యం కల్పించినట్లు ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి తెలిపారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీఎస్పీడీసీఎల్ వెబ్ సైట్ ద్వారా ఒకే క్లిక్‌తో ఒక వినియోగదారుడికి చెందిన పలు విద్యుత్ సర్వీసుల బిల్లులను ఒకేసారి చెల్లించే విధానాన్ని రూపొందించినట్లు వెల్లడించారు. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల్లో మొదటగా ఏపీఎస్పీడీసీఎల్ లో ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలియజేశారు. ఇప్పటివరకు ఒకే వినియోగదారుడి పేరుతో ఉన్న పలు విద్యుత్ సర్వీసులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు ప్రతి సర్వీసును విడివిడిగా ఎంపిక చేయాల్సి వచ్చేదని తెలిపారు. దీంతో బిల్లుల చెల్లింపునకు ఎక్కువ సమయం పట్టడంతో పాటు ప్రక్రియ కొంత క్లిష్టంగా ఉండేదన్నారు. వినియోగదారుల సమయాన్ని ఆదా చేయడంతో పాటు చెల్లింపు ప్రక్రియను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో ఈ కొత్త విధానాన్ని రూపొందించినట్లు తెలియజేశారు.

ఈ సదుపాయం ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానములు, మొబైల్ టవర్లు, పాల పరిశ్రమలు తదితర గ్రూపు విద్యుత్ సర్వీసుల వినియోగదారులు తమకు సంబంధించిన అన్ని విద్యుత్ సర్వీసులను ఒకే లాగిన్‌లో నమోదు చేసుకోవ చ్చని, అవసరమైన సర్వీసులను ఎంపిక చేసుకుని వాటికి సంబంధించిన బిల్లులను ఒకేసారి చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు. దీంతో గ్రూపు సర్వీసుల బిల్లుల చెల్లింపు ప్రక్రియ మరింత వేగవంతంగా, సులభంగా, పారదర్శకంగా ఉంటుందని వివరించారు.

# డయల్ యువర్ సీఎండీకి 1,087 ఫిర్యాదులు

- వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం
- ఆరు నెలల్లో 1,087 ఫిర్యాదులు.. 1,046 పరిష్కారం
- ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి



**విశాఖపట్నం, ఆంధ్రప్రభ :** వినియోగదారుల సమస్యలను నేరుగా తెలుసు కుని సత్వర పరిష్కారం చూపేందుక ు ఏపీఈపీడీసీఎల్ చేపట్టిన డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు పాడేరు, తూర్పు గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి వినియోగదారుల సమస్యలను కేవలం స్వీకరించడమే కాకుండా, వాటి పరిష్కారం జరిగే వరకు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ సమర్థవంతమైన సేవలను అందించ డమే ఏపీఈపీడీసీఎల్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 9న ప్రారంభమైన కార్యక్రమం ద్వారా ఆరు నెలల్లో 1,087 ఫిర్యాదులు అందగా, 1,046 పరిష్కరించినట్లు తెలిపారు. వీటిలో వోల్టేజ్, విద్యుత్ సరఫరాకు సంబంధించినవి 561, కొత్త కనెక్షన్లవి 173, స్తంభాలు, లైన్లు, డీటీఆర్‌లవి 124, మీటరింగ్, బిల్లింగ్ 17, పరిహారానికి సంబంధించినవి 21 ఉన్నాయి. ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా 164 సింగిల్‌ఫేజ్, 47 త్రీ ఫేజ్ డీటీఆర్‌లు, 508 విద్యుత్ స్తంభాలు, 55.27 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు/???లోపేతం చేసినట్లు సీఎండీ తెలిపారు. మరో 305 అభివృద్ధి పనులకు రూ.7.46 కోట్ల అంచనాలు మంజూరు చేశామన్నారు. వినియోగదారులు సాధారణ ఫిర్యాదులకు 1912కు, సీఎండీకి నేరుగా ఫిర్యాదు చేసేందుకు 8688400499కు సంప్రదించవచ్చని పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. సమస్యలను నమోదు చేయడమే కాకుండా శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యమన్నారు.

# యువతకు నైపుణ్య శిక్షణే లక్ష్యం

- 40 రంగాల్లో 2,700 రకాల ఉద్యోగాలు
- రూ. 1,022 కోట్లతో మరో 91,163 మందికి శిక్షణ
- సీడాప్ చైర్మన్ జి. దీపక్‌రెడ్డి



**అమరావతి, ఆంధ్రప్రభ :** పని చేయాలన్న ఆసక్తి ఉన్న యువతకు ఉద్యోగాలు లభించేలా నైపుణ్య శిక్షణ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సీడాప్ చైర్మన్ జి. దీపక్‌రెడ్డి తెలిపారు. నిరుద్యోగ యువతపై ప్రభుత్వం ఒక్కొక్కరికి సుమారు రూ.లక్ష వరకు ఖర్చు చేస్తోందన్నారు. సీడాప్ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటివరకు రూ.11.37 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రాజెక్టులు గ్రౌండ్ కాగా, 10 లక్షలకు పైగా ఉద్యోగాల కమిట్‌మెంట్లు వచ్చాయని తెలిపారు. ఐటీఐలు, ఏపీఎస్ఎస్‌డీసీ, సీడాప్, నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ తదితర సంస్థల ద్వారా 7,28,347 మంది యువతకు శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. శిక్షణ ఉచితంగా అందించడంతోపాటు రవాణా, కౌన్సెలింగ్, స్టడీ మెటీరియల్, ఆహారం, వసతి, పరీక్ష ఫీజులు, సర్టిఫికేషన్ వంటి సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఉద్యోగాల్లో చేరిన యువత పరిస్థితిని ఆరు నెలల పాటు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

### ఒకే వేదికపై సేవలు

నైపుణ్యం పోర్టల్ ద్వారా స్కిల్ అసెస్‌మెంట్, రెజ్యూమ్ తయారీ, ఇంటర్వ్యూ ప్రిపరేషన్, కెరీర్ గైడెన్స్ వంటి సేవలను ఒకే వేదికపై అందిస్తున్నామని దీపక్‌రెడ్డి తెలిపారు. ఏఐ ఆధారిత సేవలతో పాటు స్కిల్ పాస్‌పోర్ట్, స్కిల్ ఐడీ కార్డు అందిస్తున్నామన్నారు. రాబోయే రెండున్నరేళ్లలో మరో 91,163 మందికి శిక్షణ ఇచ్చేందుకు సూత్రప్రాయ ఆమోదం లభించిందని, ఇందుకోసం సుమారు రూ.1,022 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు రావడం ప్రభుత్వ కృషికి గుర్తింపని పేర్కొన్నారు.

# 58 కొత్త అగ్నిమాపక వాహనాలు రెడీ

- నేడు ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభం



**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్ర అగ్నిమాపక శాఖ 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.39.85 కోట్లతో కొనుగోలు చేసిన 58 నూతన అగ్నిమాపక వాహనాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం స్టీల్ బ్రిడ్జి సమీపంలో ప్రారంభించనున్నారు. వీటిలో 25 అడ్వాన్స్‌డ్ వాటర్ టెండర్లు, 20 వాటర్ బౌజర్లు, 13 త్వరిత స్పందన బహుళ ప్రయోజన టెండర్లు ఉన్నాయి. గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు, సహాయక చర్యలకు అడ్వాన్స్‌డ్ వాటర్ టెండర్లు ఉపయోగపడనున్నాయి. 14 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ బౌజర్లు పట్టణ, పారిశ్రామిక ప్రాంతాల్లో అగ్నిమాపక చర్యలకు నిరంతర నీటి సరఫరా అందించనున్నాయి. త్వరిత స్పందన వాహనాలు రద్దీ ప్రాంతాల్లో అగ్నిమాపక సేవలతో పాటు విప్ కదలికలు, కాన్వాయ్‌ల సమయంలో భద్రతా సేవలకు వినియోగించనున్నారు.

# ఏపీపీఎస్సీ పరీక్షల్లో అక్రమాల దందా

- సిట్ నివేదికతో బట్టబయలు.. జగనే ప్రధాన బాధ్యుడు
- ధ్వజమెత్తిన మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



**అమరావతి, ఆంధ్రప్రభ :** వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీ పరీక్షల్లో జరిగిన అక్రమాలు సిట్ నివేదికతో బయట పడ్డాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడారు. సిట్ నివేదిక ప్రకారం 158 మంది వాల్యుయేటర్లలో 72 మందికి మాత్రమే అర్హత ఉందని, మిగిలిన వారితో వాల్యుయేషన్ చేయించి అభ్యర్థులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ప్రైవేట్ ఈమెయిల్ ఖాతాలు, వ్యక్తిగత ఐడీలు, డ్రైవ్‌ల ద్వారా వాల్యుయేషన్ నిర్వహించారని, ఆన్సర్ షీట్లను 86 రోజుల పాటు ప్రైవేట్ రిసార్ట్‌లో ఉంచారని తెలిపారు. 736 మంది అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లలో 97.55 శాతం దిద్దుబాట్లు గుర్తించినట్లు చెప్పారు. వైట్నర్ వినియోగం, సంతకాల వ్యత్యాసాలు, వివిధ రకాల ఇంక్ వాడకం, మార్కుల వ్యత్యాసాలు వంటి అంశాలు ఫోరెన్సిక్ పరీక్షల్లో వెలుగుచూశాయని పేర్కొన్నారు. ఇవి సాంకేతిక తప్పిదాలు కాకుండా యువత భవిష్యత్తుతో ఆడుకున్న వ్యవహారమని మంత్రి విమర్శించారు. ఈ అక్రమాలకు మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రధాన బాధ్యుడని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీలో 16 వేల మందికి పారదర్శకంగా ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. డీఎస్సీపై విమర్శలు చేస్తున్న వైసీపీ నేతలు ఏపీపీఎస్సీ అక్రమాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# అర్హులందరికీ 'నేతన్నల సేవ'

- కొత్త దరఖాస్తుదారులకు ఈనెల 20లోగా ఆర్థిక సాయం
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



**అమరావతి, ఆంధ్రప్రభ:** నేతన్నల నేస్తం పథకం కింద అర్హులందరికీ ఆర్థిక సాయం అందిస్తామని, సాంకేతిక కారణాల రీత్యా కొందరికి ఇంకా నగదు జమ కాలేదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. నేతన్నలకు ఆర్థిక మేలు కలుగజేయాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు నేతన్నల నేస్తం పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే పలువురు నేతన్నలకు రూ.25 వేల ఆర్థిక సాయం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామన్నారు.

మిగిలిన వారికి కూడా ఆర్థిక సాయం అందజేస్తామని, అర్హులైన నేతన్నలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఇటీవల వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, వారికి ఈ నెల 20వ తేదీలోగా ఆర్థిక సాయం అందిస్తామని వెల్లడించారు.

చేనేతల సంక్షేమం కోరే ప్రభుత్వం తమదని స్పష్టంచేశారు. అర్హులైన నేతన్నల కుటుంబాల్లో ఆనందం చూడాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. వదంతులు, తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని, ఏమైనా అను మానాలు ఉంటే సమీపంలో చేనేత, జౌళి శాఖాధికారులను సంప్రదించాలని మంత్రి సవిత సూచించారు.

# వివేకా హత్య కేసులో సునీతకు న్యాయం జరగాలి

- డీఎస్సీలో అక్రమాలు నిజమైతే సరిదిద్దాలి : రఘువీరారెడ్డి

**ఉమ్మడి గుంటూరు, ఆంధ్రప్రభ బ్యూరో:** మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత ఎన్. రఘువీరారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మూడు ప్రభుత్వాలు మారినా ఆయన కుమార్తె వైఎస్ సునీతకు న్యాయం జరగకపోవడం బాధాకరమన్నారు. రాజకీయ లబ్ధి కోసం కేసును ఉపయోగించుకోవడం కాకుండా వాస్తవాలను వెలుగులోకి తెచ్చి దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గుంటూరులో కన్నా లక్ష్మీనారాయణ 50 ఏళ్ల రాజకీయ ప్రస్థాన వేడుకకు హాజరైన రఘువీరారెడ్డి అనంతరం విలేకరులతో మాట్లాడారు. వివేకా హత్య కేసులో సునీత చేస్తున్న పోరాటానికి న్యాయం జరగాలని, రాజకీయ ఆరోపణలకు అతీతంగా దోషులను తేల్చి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.

### డీఎస్సీ వ్యవస్థను కాపాడాలి

అవకతవకలు జరిగి ఉంటే గుర్తించి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న డీఎస్సీ నియామక వ్యవస్థ విశ్వసనీయతను కాపాడాలని, భవిష్యత్‌లో అక్రమాలు పునరావృతం కాకుండా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సూచించారు. కన్నా లక్ష్మీనారాయణ 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు రఘువీరారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.


**అవంతి ఫీడ్స్ లిమిటెడ్**

CIN: L16001AP1993PLC095778
నమోదిత కార్యాలయం : ఫ్లాట్ నెం.103, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్ స్క్వేర్, పాండురంగాపురం, విశాఖపట్నం-530 003, ఆం.ప్ర. ఇండియా
కార్పొరేట్ కార్యాలయం: జి-2, కాన్‌కోర్డ్ అపార్ట్‌మెంట్స్, 6-3-658, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ, ఇండియా. టెలిఫోన్ : 040-23310260/261, ఇ-మెయిల్:investors@avantifeeds.com, వెబ్‌సైట్: www.avantifeeds.com

1. జూన్ 30, 2026తో ముగిసిన త్రైమాసికం కొరకు కన్సాలిడేటెడ్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(రూ. లక్షలలో, ఇతర విధముగా తెలిపితే మినహా)

| వివరాలు | ముగిసిన త్రైమాసికం జూన్ 30, 2026 | ముగిసిన త్రైమాసికం జూన్ 30, 2025 | ముగిసిన సంవత్సరం మార్చి 31, 2026 |
|---|---|---|---|
| | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేసినవి |
| కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికరం) | 1,89,986.47 | 1,60,574.89 | 6,06,585.82 |
| నికర లాభం/ (నష్టం) కాలానికి (పన్ను, మినహాయింపదగిన మరియు లేదా అసాధారణ ఐటెంలకు ముందు) | 15,667.14 | 24,835.99 | 89,324.47 |
| నికర లాభం/ (నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటెంలకు తరువాత) | 15,667.14 | 24,835.99 | 88,027.39 |
| నికర లాభం/ (నష్టం) పన్నుకు తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటెంలకు తరువాత) | 11,630.50 | 18,567.73 | 65,680.22 |
| మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (కాలం కొరకు లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉన్నది) | 11,674.10 | 18,529.77 | 65,858.17 |
| ఈక్విటీ వాటా మూలధనం | 1,362.46 | 1,362.46 | 1,362.46 |
| ఇతర ఈక్విటీ (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) | | | 3,27,242.90 |
| ప్రతి వాటా ఆర్జనలు (అసాధారణ ఐటంల తరువాత) (ముఖ విలువ రూ.1/- ఒక్కొక్కటి) | | | |
| బేసిక్ | 7.58 | 13.09 | 44.48 |
| డైల్యూటెడ్ | 7.58 | 13.09 | 44.48 |

సూచనలు :
2. స్టాండ్ అలోన్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలపై అదనపు సమాచారం దిగువ విధముగా ఉన్నది.

| వివరాలు | ముగిసిన త్రైమాసికం జూన్ 30, 2026 | ముగిసిన త్రైమాసికం జూన్ 30, 2025 | ముగిసిన సంవత్సరం మార్చి 31, 2026 |
|---|---|---|---|
| | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేసినవి |
| కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికరం) | 1,56,484.76 | 1,23,480.23 | 4,37,506.19 |
| నికర లాభం/ (నష్టం) కాలానికి (పన్ను, మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటెంలకు ముందు) | 11,354.38 | 22,347.89 | 72,537.74 |
| నికర లాభం కాలానికి పన్నుకు ముందు మినహాయింపదగిన ఐటెంలకు తరువాత | 11,354.38 | 22,347.89 | 71,473.22 |
| నికర లాభం కాలానికి పన్ను తరువాత | 8,422.80 | 16,700.10 | 53,786.20 |
| మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (కాలం కొరకు లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉన్నది) | 8,457.80 | 16,670.85 | 53,925.35 |
| ఈక్విటీ వాటా మూలధనం | 1,362.46 | 1,362.46 | 1,362.46 |
| ఇతర ఈక్విటీ (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) | | | 2,78,742.22 |
| ప్రతి వాటా ఆర్జనలు (ముఖ విలువ రూ.1/- ఒక్కొక్కటి) | | | |
| -బేసిక్ | 6.18 | 12.26 | 39.48 |
| - డైల్యూటెడ్ | 6.18 | 12.26 | 39.48 |

3. పైన తెలిపిన ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 13 ఆగస్టు 2026న జరిగిన వారి సమావేశం వద్ద డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.
4. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్స్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన జూన్ 30, 2026 తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క సవివర నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. జూన్ 30, 2026 తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు (www.nseindia.com, www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ http://www.avantifeeds.com/QuarterlyResults.php లో అందుబాటులో కలవు.

మెస్సర్స్ అవంతి ఫీడ్స్ లిమిటెడ్ కొరకు
ఎ.ఇంద్ర కుమార్
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్: 00190168

ప్రదేశం : హైదరాబాద్
తేది : 13.08.2026


# రాష్ట్రంలో ఫాస్ట్రాక్ కోర్టులు మరో ఏడాది పొడిగింపు

**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలోని అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి కేడర్‌లోని ఏడు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు అలాగే సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కేడర్‌లోని పద్నాలుగు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఈ ఏడతాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2027 మార్చి 31వ తేదీ వరకు మరో సంవత్సరం పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సదరు ఫాస్ట్ ట్రాక్ కోర్టులలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న సిబ్బందితో పాటు కొనసాగించేందుకు హైకోర్టు రిజిస్ట్రార్ (పరిపాల) సిఫార్సుల మేరకు ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఉద్యోగుల సమస్యలపై 16న అత్యవసర సమావేశం

**అమరావతి, ఆంధ్రప్రభ ప్రతినిధి:** ఉద్యోగుల న్యాయమైన సమస్యలపై ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు నిర్ణయాలు వెలువడకపోవడంతో ఈ నెల 16న విజయవాడ రెవెన్యూ భవన్‌లో ఏపీ జేఏసీ అమరావతి అత్యవసర ఉద్యమ కార్యాచరణ కమిటీ సమావేశం నిర్వహించనుంది. ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి రాష్ట్ర సెక్రటేరియట్, మహిళా విభాగం సభ్యులు, ఉద్యమ కమిటీ సభ్యులు, నాలుగు జోన్ల ఇన్‌చార్జిలు, 13 జిల్లాల ఉద్యమ కమిటీ ఇన్‌చార్జిలు హాజరుకావాలని జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు కోరారు. పీఆర్సీ కమిషన్ నియామకం, మధ్యంతర భృతి, పెండింగ్ డీఏలు, బకాయిల విడుదల, అదనపు క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పునరుద్ధరణ, గ్రామ-వార్డు సచివాలయ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు సహా 29 డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని జేఏసీ కోరుతోంది. ఆగస్టు 15లోగా స్పందన లేకపోవడంతో తదుపరి ఉద్యమ కార్యాచరణపై 16న నిర్ణయం తీసుకోనున్నట్లు నేతలు తెలిపారు.

# డ్రైవర్ హత్య కేసులో సాక్షులు విచారణ

- కోర్టుకు హాజరైన ఎమ్మెల్సీ అనంతబాబు

**అమరావతి, ఆంధ్రప్రభ:** డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసు విచారణలో భాగంగా రాజమండ్రి ప్రత్యేక కోర్టు గురువారం ముగ్గురు సాక్షులను విచారించింది. ఈ సందర్భంగా నిందితుడు వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి భద్రత నడుమ కోర్టులో హాజరుపరిచారు. ముగ్గురు సాక్షులను విచారించగా ఇప్పటి వరకు విచారించిన సాక్షుల సంఖ్య 14కి చేరుకోగా మొత్తం 87 మంది సాక్షులు ఉన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఈనెల 31వ తేదీ నాటికి సాక్షుల విచారణ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. కాగా తదుపరి విచారణను న్యాయమూర్తి 17వ తేదీకి వాయిదా వేశారు.

# మెరిట్ ప్రాజెక్ట్ రాష్ట్ర సమన్వయకర్తగా డా.నారాయణ భరత్ గుప్తా

**అమరావతి, ఆంధ్రప్రభ:** మెరిట్ పథకం అమలుకు రాష్ట్ర ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌గా నారాయణభరత్ గుప్తా నియమితులయ్యారు. ఈమేరకు గురువారం ఉన్నత విద్యా (సాంకేతికవిద్య) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జె. శ్యామల రావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం నారాయణభరత్ గుప్తా ఉన్నత విద్య, సాంకేతిక విద్యాశాఖ రాష్ట్ర కమిషనర్‌గా వ్యవహరిస్తున్నారు.

# 50 లక్షల కుటుంబాల వద్దకు టీడీపీ శ్రేణులు

- అభివృద్ధి, సంక్షేమంపై వివరించాలి
- యూనిట్ ఇన్‌చార్జిల శిక్షణా కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమ



**అమరావతి, ఆంధ్రప్రభ:** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అందించిన సంక్షేమ, అభివృద్ధి ఫలాలను 50 లక్షల కుటుంబాలకు చేర్చడంలో టీడీపీ కార్యకర్తల పాత్ర కీలకమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన యూనిట్ ఇన్‌చార్జిల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'ఇంటింటికీ తెలుగుదేశం-రెండేళ్ల నమ్మకం' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ వివరిం చాలని సూచించారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని వాస్తవాలు, గణాంకాలతో తిప్పికొట్టాలని, ప్రజల్లోని అపోహలను తొలగించి ప్రభుత్వంపై విశ్వాసం పెంచేలా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని సూచించారు.

# టెలికాం టవర్లతో .. ఆర్టీసీకి అదనపు ఆదాయం



- ఖాళీ స్థలాలు, భవనాలను 15 ఏళ్ల లీజుకు ఇచ్చేందుకు ప్లాన్
- పారదర్శక టెండర్లతో టెలికాం కంపెనీలకు అవకాశం..
- కోట్ల రూపాయల ఆదాయంపై ఏపీఎస్ఆర్టీసీ అంచనా

**అమరావతి, ఆంధ్రప్రభ :** ఖాళీగా ఉన్న ఆస్తులను ఆదాయ వనరులుగా మార్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బస్‌స్టాండ్లు, డిపోలు, వర్క్‌షాపులు, ఖాళీ స్థలాలు, పాత భవనాలను టెలికాం కంపెనీలకు సెల్‌టవర్ల ఏర్పాటు కోసం దీర్ఘకాలిక లీజుకు ఇవ్వాలని ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రాథమికంగా 15 ఏళ్ల లీజు కాలాన్ని నిర్ణయిం చినట్లు సమాచారం. దీనివల్ల ఆర్టీసీకి కోట్ల రూపాయల అద నపు ఆదాయం సమకూరడంతో పాటు రాష్ట్రంలో టెలికాం నెట్‌వర్క్ విస్తరణకు కూడా తోడ్పాటు లభించనుంది. ఈ ప్రక్రి యను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ (ఆప్టిఎస్) ద్వారా ఈ-టెండర్లు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రాజెక్టు అమలు, పర్యవేక్షణ బాధ్యతలను ఏపీఎస్ఆర్టీసీ కార్గో విభాగానికి అప్పగించనున్నారు.

### లైసెన్స్ ఫీజుపై అదనంగా 18శాతం జీఎస్టీ

టెలికాం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థలు కనీసం 10 చదరపు మీటర్ల స్థలాన్ని లీజుకు తీసుకోవాల్సి ఉంటుంది. స్థలం విస్తీర్ణాన్ని బట్టి బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ రూ.27,174 నుంచి రూ.7,08,768 వరకు నిర్ణయించారు. లైసెన్స్ ఫీజుపై అదనంగా 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వ స్థలాల వినియోగంపై ఏపీటీఎస్‌కు రెండు శాతం సర్వీస్ ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. టెలికాం టవర్ల ఏర్పాటు కోసం అవసరమైన మున్సిపల్, పర్యావరణ, ఇతర చట్టబద్ధ అనుమతులను లీజుదారులే పొందాల్సి ఉంటుంది. టవర్‌లు, సెల్యులార్ యాంటెన్నాలు, మైక్రోవేవ్ పరికరాలు, సైలెంట్ జనరేటర్లను మాత్రమే ఏర్పాటు చేయడానికి అనుమతి ఉంటుంది. లీజు గడువు పూర్తయ్యాక టవర్, క్యాబినెట్, జనరేటర్‌లను తొలగించే బాధ్యత కూడా లీజుదారులదే. ప్రభుత్వం అవసరమైతే 12 నెలల ముందస్తు నోటీసుతో టవర్‌ను మరోచోటికి తరలించే నిబంధనను కూడా ఒప్పందంలో చేర్చనున్నారు.

### ఖాళీ స్థలాలను గుర్తించే పనిలో అధికారులు

ఈ విధానంతో ప్రస్తుతం వినియోగంలో లేని ఆర్టీసీ ఆస్తు ల నుంచి నెలవారీ స్థిర ఆదాయం లభించనుంది. బస్‌స్టాండ్ల పైభాగాలు, వెనుక భాగంలోని ఖాళీ స్థలాలను కూడా సమ ర్థంగా వినియోగించుకోవాలని సంస్థ భావిస్తోం ది. టవర్ల నిర్వహణకు అవసరమైన సేవలను ఆర్టీసీ కార్గో నెట్ వర్క్ ద్వారా సమన్వయం చేసే అవకాశాన్ని కూడా పరిశీలి స్తోంది ఇప్పటికే జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వ ఖాళీ భూములు, భవనాల వివరాలను ఏపీటీఎస్‌కు అందజేశారు. ఏపీఎస్ ఆర్టీసీకి ఆకి వీడు, భీమవరం, తిరువూరు, నంది గామ, జగ్గ య్యపేట, కాకినాడ, కొవ్వూరు తదితర ప్రాంతాల్లో విస్తృతం గా ఖాళీ స్థలాలు అందుబాటులో ఉన్నాయి. తొలిదశలో 28 ప్రదేశా లకు టెండర్లు ఆహ్వానించినట్లు సమా చారం. ఈ కార్య క్రమం విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ఆర్టీసీ ఆస్తులను కూడా లీజుకు ఇవ్వాలని అధికారులు యోచిస్తున్నారు.

# వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది

- ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

**అమరావతి, ఆంధ్రప్రభ :** తనపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆరోపించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ పలాసలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడి బైక్ ప్రమాద ఘటనను పక్కదారి పట్టించేందుకు వైసీపీ నేతలు సుమారు 20 నెలల క్రితం జరిగిన తన కారు ప్రమా దాన్ని ఇప్పుడు తెరపైకి తెస్తున్నారని విమ ర్శించారు. 2024 డిసెంబర్ 21న కొరసవాడ వద్ద రాంగ్ రూట్‌లో వచ్చిన ఆటో తమ కారును ఢీకొనడంతో ఐదుగురు గాయపడ్డా రని తెలిపారు.

క్షతగాత్రులను 108 ద్వారా రిమ్స్‌కు తరలించి, తాను ఆస్పత్రికి వెళ్లి పరామర్శిం చానన్నారు. తీవ్రంగా గాయ పడిన భోగయ్యను మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆస్పత్రికి తరలించి సొంత ఖర్చులతో చికిత్స అందించానని చెప్పారు. అనంతరం భోగయ్య కుటుంబానికి సాయం చేశానని, ఆయనకుమారుడి ఖాతాకు ఫోన్‌పే ద్వారా రూ.1.85 లక్షలు పంపినట్లు తెలిపారు. పోలీసు, ఆస్పత్రి రికార్డులు పరిశీలిస్తే వాస్తవాలు స్పష్టమవుతాయని గోవిందరావు పేర్కొన్నారు.


**GOCL CORPORATION LIMITED**

CIN: L24292AP1961PLC126081
Registered Office: Plot No. 63-66, AIE Industrial Park, Pedagantyada, Gajuwaka, Visakhapatnam - 530044, Andhra Pradesh.
Corporate Office: URJA HEIGHTS, 2nd Floor, D. No.7-1-21/A/201, Sy No.341/1, Raj Bhavan Road, Begumpet, Hyderabad - 500016.
Website: www.goclcorp.com | Email: info@goclcorp.com | Tel: 040-23810671/9

జూన్ 30, 2026తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక యొక్క సారాంశం

(₹ లక్షలలో)

| క్ర. సం. | వివరాలు | ముగిసిన త్రైమాసికం 30.06.2026 | 31.03.2026 | 30.06.2025 | ముగిసిన సంవత్సరం 31.03.2026 |
|---|---|---|---|---|---|
| | | (ఆడిట్ చేయనివి) | (ఆడిట్ చేసినవి) | (ఆడిట్ చేయనివి) | (ఆడిట్ చేసినవి) |
| 1. | కొనసాగుతున్న కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 6312.87 | 7859.99 | 8649.63 | 42557.34 |
| 2. | నికర లాభం కాలానికి (పన్ను, మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు ముందు) కొనసాగుతున్న కార్యకలాపాల నుండి | 5272.66 | 6359.30 | 5078.01 | 33350.70 |
| 3. | నికర లాభం కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు తర్వాత) కొనసాగుతున్న కార్యకలాపాల నుండి | 5624.31 | 6149.47 | 6298.10 | 34651.13 |
| 4. | నికర లాభం కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంల తర్వాత) కొనసాగుతున్న కార్యకలాపాల నుండి | 4385.20 | 3992.60 | 5372.48 | 27958.79 |
| 5. | నికర లాభం కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంల తర్వాత) నిలిపివేసిన కార్యకలాపాల నుండి | (345.33) | 3522.07 | 116882.05 | 124235.91 |
| 6. | నికర లాభం కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంల తర్వాత) కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల నుండి | 4039.87 | 7514.67 | 122254.53 | 152194.70 |
| 7. | మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (కాలానికి (పన్ను తరువాత) లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉంది) | 3863.08 | 12583.10 | 122536.82 | 161694.08 |
| 8. | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ₹ 2/- చొప్పున) | 991.45 | 991.45 | 991.45 | 991.45 |
| 9. | రిజర్వులు అనగా ఇతర ఈక్విటీ (వార్షీకరించబడినవి) | - | - | - | 313302.40 |
| 10. | ప్రతి వాటాకు ఆర్జనలు (₹ 2/- చొప్పున) (కొనసాగుతున్న కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹) | 8.85 | 8.05 | 10.84 | 56.40 |
| 11. | ప్రతి వాటా ఆర్జనలు (₹ 2/- చొప్పున) (నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹) | (0.70) | 7.10 | 235.78 | 250.61 |
| 12. | ప్రతి వాటా ఆర్జనలు కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹) | 8.15 | 15.15 | 246.62 | 307.01 |

కంపెనీ యొక్క స్టాండ్ అలోన్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు సంక్షిప్తంగా దిగువ ఇవ్వబడినవి :

| క్ర. సం. | వివరాలు | ముగిసిన త్రైమాసికం 30.06.2026 | 31.03.2026 | 30.06.2025 | ముగిసిన సంవత్సరం 31.03.2026 |
|---|---|---|---|---|---|
| | | (ఆడిట్ చేయనివి) | (ఆడిట్ చేసినవి) | (ఆడిట్ చేయనివి) | (ఆడిట్ చేసినవి) |
| 1. | కొనసాగుతున్న కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 5683.10 | 7260.28 | 5084.94 | 28375.04 |
| 2. | పన్నుకు ముందు లాభం కొనసాగుతున్న కార్యకలాపాల నుండి | 4650.47 | 6219.53 | 4132.77 | 24396.19 |
| 3. | పన్ను తరువాత లాభం కొనసాగుతున్న కార్యకలాపాల నుండి | 3556.10 | 4097.53 | 3307.46 | 17970.81 |
| 4. | లాభం/(నష్టం) పన్ను తరువాత నిలిపివేసిన కార్యకలాపాల నుండి | (345.33) | 3522.07 | 117392.17 | 126613.73 |
| 5. | పన్ను తరువాత లాభం కొనసాగుతున్న కార్యకలాపాలు మరియు నిలిపి వేసిన కార్యకలాపాల నుండి | 3210.77 | 7619.60 | 120699.63 | 144584.54 |
| 6. | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ₹ 2/- చొప్పున) | 991.45 | 991.45 | 991.45 | 991.45 |
| 7. | రిజర్వులు అనగా ఇతర ఈక్విటీ (వార్షీకరించబడినవి) | - | - | - | 216389.43 |
| 8. | ప్రతి వాటాకు ఆర్జనలు (₹ 2/- చొప్పున) (కొనసాగుతున్న కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹) | 7.17 | 8.27 | 6.67 | 36.25 |
| 9. | ప్రతి వాటా ఆర్జనలు (₹ 2/- చొప్పున) (నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹) | (0.70) | 7.10 | 236.81 | 255.41 |
| 10. | ప్రతి వాటా ఆర్జనలు కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹) | 6.47 | 15.37 | 243.48 | 291.66 |

గమనిక:
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజ్‌లతో దాఖలు చేయబడిన జూన్ 30, 2026తో ముగిసిన త్రైమాసికం కొరకు కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్ అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క సవివర నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్ అనగా www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.goclcorp.com పై కూడా అందుబాటులో కలవు.

బోర్డు ఉత్తర్వు మేరకు
జిఓసిఎల్ కార్పొరేషన్ లిమిటెడ్ కొరకు
సం/- రవి జైన్
పూర్తికాలపు డైరెక్టర్ మరియు చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్
డిఐఎన్: 09184688

ప్రదేశము : ముంబాయి
తేది : ఆగస్టు 13, 2026

• ELECTRONICS • REALTY
HINDUJA GROUP